## పదో తరగతిలో మండల టాపర్‌గా నిలిచిన విద్యార్థినికి బీజేపీ నేత వెంకన్న సన్మానం



**తెలుగు గళం న్యూస్ జఫర్గఢ్ ఆగస్టు 02**

స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలోని గ్రామాల పర్యటనలో భాగంగా జఫర్‌గడ్ మండలం కూనూరు గ్రామానికి చెందిన పసునూరి సదానందం--మమత దంపతుల చిన్న కుమార్తె పసునూరి శ్రావ్యను బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు, మాజీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే అభ్యర్థి పెరుమాండ్ల వెంకటేశ్వర్లు (వెంకన్న) ఘనంగా సన్మానించారు.పదో తరగతి పరీక్షల్లో జఫర్‌గడ్ మండలంలోనే అత్యధిక మార్కులు సాధించి ప్రథమ స్థానంలో నిలిచిన శ్రావ్యకు శాలువా కప్పి అభినందనలు తెలిపారు. అనంతరం స్వీట్లు తినిపించి, అక్కడున్న వారికి స్వీట్లు పంపిణీ చేశారు. విద్యార్థులు లక్ష్యాన్ని నిర్దేశించుకుని కష్టపడి చదివితే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని వెంకన్న పేర్కొన్నారు. శ్రావ్య భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జనగామ జిల్లా ఎస్సీ మోర్చా ఉపాధ్యక్షుడు ఇల్లందుల సారయ్య, బూత్ అధ్యక్షులు గడ్డం వెంకటేశ్వర్లు, బెల్లి పెద్దన్న, సకినాల కొమురెల్లి, తీగారపు బుచ్చయ్య, సీనియర్ నాయకులు ఎల్లా చారి, ముచ్చ యాదవ్ రెడ్డి, బీజేపీ యువ నాయకులు వేముల రాకేష్, వేముల నాగరాజు, కొండవీని సందీప్, వల్లాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఆగస్టు 9న "చలో ఏటూరునాగారం"

**రాజ్యాంగ హక్కుల పరిరక్షణకు ఆదివాసుల మహా ఉద్యమం**
**ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని బ్లాక్ డేగా నిర్వహిస్తూ భారీ ర్యాలీ -- బహిరంగ సభ -- ఆగస్టు 17న ఐటీడీఏ ముట్టడి**
**5వ షెడ్యూల్, జీఓ--3, 1/70, పీసా, అటవీ హక్కుల చట్టాల అమలే ప్రధాన లక్ష్యం**






**తెలుగు గళం ఏటూరునాగారం,ములుగు :**

ములుగు జిల్లా ఏటూరునాగారం ఐటీడీఏ కేంద్రంలో ఆదివారం ఆదివాసి హక్కుల పోరాట సమితి (తుడుం దెబ్బ) ఆధ్వర్యంలో నిర్వహించిన అత్యవసర జిల్లా సమావేశంలో ప్రపంచ ఆదివాసి దినోత్సవం సందర్భంగా ఆగస్టు 9న చేపట్టనున్న "చలో ఏటూరునాగారం" కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆదివాసి హక్కుల పోరాట సమితి (తుడుం దెబ్బ), ఆదివాసి ఉద్యోగుల సంక్షేమ �do సాంస్కృతిక సంఘం, ఆదర్శ సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో భారీ ర్యాలీ, బహిరంగ సభ, బ్లాక్ డే నిరసన కార్యక్రమాలు, అలాగే ఆగస్టు 17న ఐటీడీఏ ముట్టడి కార్యక్రమాలకు సంబంధించిన కరపత్రాలను నాయకులు ఆవిష్కరించారు. సమావేశంలో నాయకులు మాట్లాడుతూ, భారత రాజ్యాంగం ఆదివాసులకు కల్పించిన రాజ్యాంగ, భూ, అటవీ, స్వయం పాలన హక్కులు నిరంతరం ఉల్లంఘనకు గురవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రాజ్యాంగంలోని 5వ షెడ్యూల్ నిబంధనలను సంపూర్ణంగా అమలు చేయడం, షెడ్యూల్డ్ ప్రాంతాల్లో జీఓ ఎంఎస్ నెం.3ను పునరుద్ధరించి కఠినంగా అమలు చేయడం, 1/70 భూ బదలాయింపు నియంత్రణ చట్టాన్ని పటిష్ఠంగా అమలు చేసి ఆదివాసి భూములను పరిరక్షించడం, పీసా చట్టాన్ని పూర్తిస్థాయిలో అమలు చేసి గ్రామసభలకు రాజ్యాంగబద్ధ అధికారాలు కల్పించడం, అటవీ హక్కుల చట్టం ప్రకారం సాగులో ఉన్న ప్రతి ఆదివాసి రైతుకు హక్కు పత్రాలు అందించడం, అలాగే వడ్డీ వ్యాపార నియంత్రణ చట్టాన్ని కఠినంగా అమలు చేసి గిరిజన ప్రజలను దోపిడీ నుంచి రక్షించడం ప్రభుత్వ తక్షణ బాధ్యత అని స్పష్టం చేశారు. ఆదివాసుల సంస్కృతి, సంప్రదాయాలు, భాష, జీవన విధానం, ఆత్మగౌరవం, రాజ్యాంగ హక్కులను కాపాడుకునేందుకు అన్ని ఆదివాసి సంఘాలు, ప్రజాసంఘాలు, యువజన, విద్యార్థి, ఉద్యోగి, మహిళా సంఘాలు ఐక్యంగా ఉద్యమంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని బ్లాక్ డేగా పాటిస్తూ ఆగస్టు 9న ఏటూరునాగారంలో నిర్వహించే భారీ ర్యాలీ, బహిరంగ సభను చారిత్రాత్మక విజయంగా నిలపాలని, అనంతరం ఆగస్టు 17న ఐటీడీఏ ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతం చేసి ఆదివాసుల న్యాయమైన డిమాండ్ల సాధనకు ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని నిర్ణయించినట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో జాతీయ ఉపాధ్యక్షులు యాసం రాజు, రాష్ట్ర కార్యదర్శులు వట్టం జనార్ధన్, చింత కృష్ణ, పాయం జానికిరామ్, మహిళ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొమరం లక్ష్మీకాంత, జిల్లా అధ్యక్షులు చందా మహేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి వట్టం సురేష్, కోట సంపత్, ఖమ్మం వెంకట్, బిక్షపతి, ఏటూరునాగారం మండల అధ్యక్షులు తాటి నీలాద్రి, తాడ్వాయి మండల అధ్యక్షుడు చంద నవీన్, కన్నాయిగూడెం మండల అధ్యక్షుడు ఆలం రాంబాబు, చాప లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# వీధి కుక్కల వీరవిహారం...

**ప్రాణాలతో చెలగాటమా?**
**భరణిపాడులో చిన్నారిపై వీధి కుక్క దాడి --**
**గాయాలతో చికిత్స పొందుతున్న బాలిక"**





**సత్తుపల్లి/ వేంసూరు,ఆగస్టు 02 (తెలుగుగళం) న్యూస్ :**

మండలంలోని భరణిపాడు గ్రామంలో వీధి కుక్కల బెడద మరోసారి వెలుగులోకి వచ్చింది. గుల్లపూడి నర్సింహారావు కుమార్తె విద్యాభారతి ఇంటి సమీపంలో ఆడుకుంటున్న సమయంలో ఓ వీధి కుక్క ఒక్కసారిగా దాడి చేసి ఛాతీ, పొట్ట భాగాల్లో తీవ్రంగా కరిచింది. దీంతో బాలిక గాయపడగా, వెంటనే తల్లిదండ్రులు వేంసూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం విజయవాడకు తరలించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. సకాలంలో చికిత్స అందడంతో ప్రాణాపాయం తప్పిందని వైద్యులు వెల్లడించారు. గ్రామాల్లో వీధి కుక్కల సంఖ్య రోజురోజుకూ పెరుగుతుండడంతో ప్రజలు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. ముఖ్యంగా చిన్నారులు, వృద్ధులు, రాత్రి వేళల్లో ప్రయాణించే వారు కుక్కల దాడులకు గురవుతున్నారని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్యపై ఇప్పటికే పలుమార్లు ఫిర్యాదులు చేసినా అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపిస్తున్నారు.కూలీ పనులకు వెళ్లే తల్లిదండ్రులు తమ పిల్లల భద్రతపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వీధి కుక్కలను నియంత్రించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, పెంపుడు కుక్కలకు తప్పనిసరిగా రేబీస్ టీకాలు వేయించి వాటిని ఇళ్ల వద్దే ఉంచేలా చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.భరణిపాడు మాత్రమే కాకుండా మండలంలోని పలు గ్రామాల్లో కూడా వీధి కుక్కల దాడులు జరుగుతున్నాయని, ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి వీధి కుక్కల నియంత్రణకు శాశ్వత పరిష్కారం చూపాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# జన ఐక్యతకు స్నేహితుల దినోత్సవం దోహదం

## : మల్లూరు చంద్రశేఖర్(సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి)

**మర్లపాడు లో ఘనంగా అంతర్జాతీయ ఫ్రెండ్షిప్ డే"**





సత్తుపల్లి/వేంసూరు,ఆగస్టు02(తెలుగు గళం) న్యూస్: ప్రపంచ ప్రజల మధ్య జన ఐక్యత అవసరమని,దేశాల మధ్య మైత్రి అవసరమని ఐక్యరాజ్యసమితి భావించిందని అట్టి భావన నుండి1935 లో అంతర్జాతీయ స్నేహితుల దినోత్సవం ప్రారంభం అయ్యిందని సీఐటీయూ ఖమ్మంజిల్లా సహాయ కార్యదర్శి మల్లూరు చంద్రశేఖర్ పేర్కొన్నారు.

ఒకో దేశంలో ఒకో రోజు జరుగుతుందన్నారు.

భారతదేశంలో ఆగస్టు మొదటి ఆదివారం స్నేహితుల దినోత్సవం జరుగుతుందన్నారు.నియోజకవర్గ పరిధిలోని వేంసూరు మండలశీలో గల మర్లపాడు గ్రామంలో షాపింగ్ ఆల్ హమాలి కార్మికుల అడ్డాలో సీఐటీయూ ఆధ్వర్యంలో ఆదివారం స్నేహితుల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.కార్మికులు ఒకరికి ఒకరు రక్షాలు కట్టుకొని శుభాకాంక్షలు చెప్పుకున్నారు.ఈ సందర్భంగా జరిగిన సభలో పాల్గొన్న మల్లూరు హమాలీ సంఘం అధ్యక్షులు పర్సా అప్పారావు కు రక్షా కట్టారు.అనంతరం సభలో చంద్రశేఖర్ మాట్లాడుతూ రక్ష అనేది ఫ్యాషన్ కాదని అది మన మణికట్టుపై ఆగుపించిన ప్రతిసారి మన మధ్య స్నేహం గుర్తొస్తోందని,మన మిత్రుని కష్టసుఖాల బాధ్యత మనకు ఉందని,సమాజ శ్రేయస్సు కోసం పోరు చేసే సీఐటీయూ సంఘంలో సభ్యులుగా ఉన్నామని,పోరాటాలలో ఉండాలని రక్షా బాధ్యతను గుర్తు చేస్తుందన్నారు.

కార్మికులు అందరు స్నేహితులు లాగ ఐక్యమత్యంగా ఉండి పాలకుల,యాజమాన్యాలపై హక్కుల రక్షణ కోసం,కూలీ ధరల పెంపు కోసం,కార్మికవర్గ రాజ్య స్థాపన కోసం పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు.ఆగస్టు 10 న క్విట్ ఇండియా డే ను పురస్కరించుకొని కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై జరగనున్న జైల్ బరో కార్యక్రమంలో అందరు పాల్గొనాలని కోరారు.అనంతరం మల్లూరు గృహం వద్దకు బాల బాలికలు వెళ్లి రక్షాలు ఆయన చేతికి కట్టి స్నేహితుల దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు.పసి హృదయాల ప్రేమ గొప్పదనీ బాల బాలికలను చంద్రశేఖర్ ఆశ్వీరదించారు.చిన్ననాటి నుండే ఐక్యంగా స్నేహంగా ఉండటం మంచి అలవాటు అని చిన్నారులతో కాసేపు ముచ్చటించి మిఠాయిలు పంచారు.ఈ కార్యక్రమాలలో: హమాలీ కార్మికులు గజ్జెల్లి సత్యనారాయణ,కనమాల నాగరాజు,జోజి,దిలీప్,దారా శ్రీను,యామవరపు శ్రీను,గజ్జెల్లి వెంకటేశ్వరరావు,నడ్డి ప్రసాద్,కనపర్తి కృష్ణ, పూరేటి ముత్తయ్య, దారా నాగు,అభి తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి



**స్టేషన్ ఘనపూర్, తెలుగుగళం, ఆగస్టు 02:**

స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ కార్యకర్త బోస్ ఐలయ్య గుండెపోటుతో మరణించగా మాజీ ఉపముఖ్యమంత్రి స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి మృతుని కుటుంబాన్ని పరామర్శించి వారి కుటుంబానికి అండగా ఉంటానని అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తాటికొండ వినయ్, శిరీష్ రెడ్డి, 14వ వార్డు కౌన్సిలర్ కృష్ణవేణి సారయ్య,అంబటి కిషన్, రాజు, రాజారపు ఏలియా,సాంబమూర్తి, అక్కనపల్లి శ్రీను, మహి, సింగపురం దయాకర్, పొన్నం రాజయ్య, గుర్రం రమేష్, హరినాథ్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## మానవ సేవే మాధవ సేవ గ్రూప్ సభ్యుల ఆర్థిక సాయం



**స్టేషన్ ఘనపూర్, తెలుగుగళం, ఆగస్టు 02:**

స్టేషన్ ఘనపూర్ మండలం పాంనూర్ గ్రామంలో తాళ్ళపెల్లి రాజమ్మ అనారోగ్యంతో మరణించారు.తాళ్ళపెల్లి రాజమ్మ భర్త కొన్ని సంవత్సరాల క్రితం మరణించారు.తాళ్ళపెల్లి రాజమ్మకు ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.మానవ సేవే మాధవ సేవ గ్రూప్ సభ్యులు రాజమ్మ కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సాయం చేశారు.ఈ కార్యక్రమంలో మానవ సేవే మాధవ సేవ గ్రూప్ సభ్యులందరూ పాల్గొన్నారు.

## కొత్తపల్లి గోరి మండల వార్డు సభ్యుల కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

**మండల వర్కింగ్ ప్రెసిడెంట్‌గా పేరాల రాజేందర్ ఏకగ్రీవం**



**తెలుగు గళం న్యూస్ భూపాలపల్లి కొత్తపల్లి గోరి**

తెలంగాణ వార్డు సభ్యుల ఫోరం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు కొత్తపల్లి గోరి మండల కేంద్రంలో వార్డు సభ్యుల సమావేశం ఆదివారం అత్యంత ఉత్సాహభరిత వాతావరణంలో విజయవంతంగా నిర్వహించబడింది. ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మామిడి శ్రీకాంత్ నేతృత్వంలో జరిగిన ఈ సమావేశంలో మండల పరిధిలోని వివిధ గ్రామాల వార్డు సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని చర్చించారు.ఈ సందర్భంగా కొత్తపల్లి గోరి మండల వార్డు సభ్యుల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.మండల వర్కింగ్ ప్రెసిడెంట్‌గా పేరాల రాజేందర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.తమ సమస్యల పరిష్కారానికి,వార్డుల సమగ్ర అభివృద్ధికి ప్రతి ఒక్క వార్డు సభ్యుడు సమన్వయంతో ముందుకు సాగాలని ఈ సందర్భంగా నాయకులు పిలుపునిచ్చారు.గ్రామీణ స్థాయిలో వార్డు సభ్యుల హక్కుల సాధనకు,ఎదురవుతున్న సవాళ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడానికి ఈ కమిటీ నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు.నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులకు పలువురు వార్డు సభ్యులు,ప్రజాప్రతినిధులు శుభాకాంక్షలు తెలియజేశారు.

## మండల ఫోటోగ్రాఫర్ల కార్యవర్గ ఎన్నిక



**స్టేషన్ ఘనపూర్, తెలుగుగళం, ఆగస్టు 02:**

స్టేషన్ ఘనపూర్ మండలంలోని శ్రీ తిరుమలనాథ స్వామి ఆలయంలో ఫోటోగ్రాఫర్లు సమావేశం కావడం జరిగింది.ఈ సమావేశంలో స్టేషన్ ఘనపూర్ మండల ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ మండల కార్యవర్గాన్ని ఫోటోగ్రాఫర్లు అందరూ కలిసి ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.సీనియర్ ఫోటోగ్రాఫర్ వల్లాల మురళి(మయూరి స్టూడియో) గౌరవ అధ్యక్షులుగా ఎన్నుకోవడం జరిగింది. చిట్టాల సురేష్ (నక్షత్ర స్టూడియో) మండల అధ్యక్షులు, ఉపాధ్యక్షులుగా తాటికొండ శ్రీధర్ (తాటికొండ), ఎండి జాఫర్ (సముద్రాలు),ప్రధాన కార్యదర్శి మారపాక అన్వేష్ (ఘనపూర్),సహాయకార్యదర్శి ఈగ విజయ్ కుమార్ (సముద్రాల),కోశాధికారి వల్లాల సతీష్ (ఘనపూర్),ముఖ్య సలహాదారులుగా మహేశ్వరం ప్రకాశ్, మహేశ్వరం శ్యాం సుందర్,గుడికందుల రమణకుమార్, ఊరడి రాజు,మొగుదుంపురం కిశోర్,కార్యవర్గ సభ్యులుగా కత్తెరశాల నగేష్,కొత్తకొండ అనిల్, పారునంజు కుమార్, బైరపాక మనోజ్ కుమార్, కోల రాజు లను ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో వివిధ గ్రామాల ఫోటోగ్రాఫర్లు పాల్గొనడం జరిగింది.

## నల్లగొండ నర్సయ్య మృతికి సంతాపం తెలిపిన వర్ధన్నపేట నాయకులు



**తెలుగు గళం న్యూస్ వరంగల్ రూరల్/ఆగష్టు02**

దుగ్గొండి మండలం తిమ్మంపేట గ్రామానికి చెందిన వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు నల్లగొండ రమేష్ తండ్రి నల్లగొండ నర్సయ్య కన్నుమూశారు.ఆయన అంతిమ యాత్రలో వర్ధన్నపేట మార్కెట్ చైర్మన్ నరుకుడు వెంకటయ్య, వర్ధన్నపేట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పోశాల వెంకన్న గౌడ్ పాల్గొన్నారు.నల్లగొండ నర్సయ్య పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.అనంతరం నల్లగొండ రమేష్ మరియు కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి, సంతాపం తెలిపారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ నాయకుడు మరుపట్ల సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

